

## పొంగులేటితో తుమ్మల భేటీ..

- ఎన్నికల వ్యూహాలపై కసరత్తు

2


# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)

మంగళవారం 10, అక్టోబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


### స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు

# చర్యలు చేపట్టాలి

### కలెక్టర్ వీపీ.గౌతమ్, సీపీ విష్ణు ఎస్.వారియర్



**ఖమ్మం, అక్టోబర్ 9-కెరటం న్యూస్:**

స్వేచ్ఛ, న్యాయమైన ఎన్నికలు జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై ఎంసిసి, ఎస్ఎస్టి, ఫ్లయింగ్ స్క్వాడ్ టీములతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మిగతా 2లో..

### ఎన్నికల ప్రవర్తనా నియమావళిని

# అమలు చేయాలి

- కలెక్టర్ వీపీ.గౌతమ్



**ఖమ్మం, అక్టోబర్ 9-కెరటం న్యూస్:**

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూ.చ. తప్పకుండా అమలుచేయాలని కలెక్టర్ వీపీ.గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఎన్నికల మిగతా 2లో..

### ఈవీఎంలు పరిశీలించిన

# కలెక్టర్, సీపీ

**ఖమ్మం, కెరటం న్యూస్**



శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఇవిఎంల భద్రత, రిషిప్షన్ కేంద్ర ఏర్పాటుకు ఖమ్మం రూరల్ మండలం పోనేకల్లు లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల, ఖమ్మం నగరంలోని సెయింట్ జోసఫ్ హైస్కూల్ లను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. ఇవిఎంల భద్రతకు గదులు, భద్రత దృష్ట్యా చేపట్టాల్సిన చర్యల గురించి పరిశీలించారు. రిషిప్షన్ కేంద్రం మిగతా 2లో..

### గ్రీవెన్స్ దరఖాస్తులు

# త్వరగా పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ డీ.మధుసూదన్ నాయక్



**ఖమ్మం, అక్టోబర్ 9-కెరటం న్యూస్:**

గ్రీవెన్స్ డేలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారులనుండి పలు సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలకై సూచించారు. కొణిజర్ల మండలం లాలాపురం గ్రామంకు చెందిన కొమ్ము భద్రయ్య తాను రెండవ విడత దళితబందు పథరంకు దరఖాస్తు చేసుకోవడం జరిగినదని, తన పేరు లిస్టులో నమోదు కాలేదని తాను వికలాంగుడనని తనకు దళితబంధు మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును, చింతకాని మండలం తిమ్మినేనిఆపలెంకు చెందిన సూరేపల్లి ప్రమిల తాను గత 43 సంవత్సరములుగా తన కుటుంబం జీవనం సాగిస్తున్నామని తన భర్త 2012లో మరణించడం జరిగినదని, తనకు దళితబంధు పథకం మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును మిగతా 2లో..

## స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణకు

# చర్యలు చేపట్టాలి



(మొదటి పేజీ తరువాయి..)

మాట్లాడుతూ, ఎన్నికల షెడ్యూల్ విడుదల ప్రకటించినందున సోమవారం మధ్యాహ్నం నుండి ఎన్నికల ప్రక్రియ ముగియు తేదీ డిసెంబర్ 5 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ని ఖచ్చితంగా అమలుచేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఫ్లయింగ్ స్క్వాడ్ లను వెంటనే క్రియాశీలం చేయాలన్నారు. ఎస్ఎస్టి టీములను నోటిఫికేషన్ తేదీ నుండి క్రియాశీలం చేయాలన్నారు. ఓటర్లను భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురిచేయడం, డబ్బు విచ్చలవిడిగా పంచడం చేయకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. నగదు కదలికలపై గట్టి నిఘా పెట్టాలన్నారు. సి విజిల్ యాప్ పై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. స్టార్ క్యాంపెనర్ వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. టీముల వాహనాలకు ఎన్నికల కమిషన్ లోగోతో పాటు, కెమెరా, జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటుచేయాలన్నారు. పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, ఏసీపీ లు సంబంధిత రిటర్నింగ్ అధికారుల తో సమావేశమై టీముల కు షిఫ్టింగ్ పద్ధతిన విధులు కేటాయించాలన్నారు. చెక్ పోస్ట్ల వద్ద నిఘా పటిష్టం చేయాలన్నారు. భద్రతా సిబ్బందికి వసతికి కేటాయించిన భవనాలు రాజకీయ పార్టీల వ్యక్తులకు సంబంధం లేనివి గుర్తించాలన్నారు. కేటాయించిన షిఫ్ట్ విధులు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు డిసిపి ప్రసాద్ రావు, ఆర్డీవోలు, ఎసిపిలు, ఎంపిడివోలు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని

# అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

షెడ్యూల్ విడుదల పై సమావేశం నిర్వహించి, ఎన్నికల ప్రవర్తన నియమావళి పై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ శాసనసభ సాధారణ ఎన్నికలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, తక్షణమే మోడల్ కండక్ట్ ఆఫ్ కోడ్ (ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందని తెలిపారు. షెడ్యూల్ విడుదల తర్వాత 72 గంటలు అతిముఖ్యమని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆస్తులపై వాల్ రైటింగ్, పోస్టర్లు, హోర్డింగులు, బ్యానర్లు తదితరాలన్ని 24 గంటల లోపు, అన్ని పబ్లిక్ స్థలాల్లో ఉన్న వాటిని 48 గంటల్లో, ప్రయివేటులో ఉన్న వాటిని 72 గంటల లోపు తొలగించాలని ఆయన తెలిపారు. వెబ్సైట్ లో రాజకీయ నాయకుల ఫోటోలు తొలగించాలన్నారు. ప్రభుత్వ వాహనాలు రాజకీయ అవసరాలకు వాడరాదన్నారు. ప్రభుత్వ అతిథి గృహాలు, హెలీప్యాడ్, ప్రభుత్వ మైదానాలు ఫస్ట్ కమ్ ఫస్ట్ కి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయరాదని, ప్రగతిలో ఉన్న పనులు మాత్రమే చేపట్టాలని ఆయన తెలిపారు. ప్రగతిలో ఉన్న, ఇంకనూ ప్రారంభించని క్రొత్త పనుల జాబితా సమర్పించాలన్నారు. కొత్త పనులు చేపట్టుట, ప్రకటించటం చేయరాదని ఆయన తెలిపారు. సి.విజిల్ పర్యవేక్షణ చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. విద్యా సంస్థలు, విద్యార్థులు, యువతకు సి విజిల్ యాప్ పై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఎన్నికల విధులు అత్యంత కీలకమని, ఏ దశలోనూ అలసత్వం వద్దని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఎస్డీసి, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటితో తుమ్మల భేటీ..

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసంలో ఆ పార్టీ నేత, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం భేటి అయ్యారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల్లో అనుసరించాల్సిన అంశాలపై చర్చించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు సాధించేందుకు వ్యూహాత్మకంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. రాష్ట్రంలో తమ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు అనుసరించాల్సిన విధివిధానాల గురించి మాట్లాడుకున్నారు.

# ఈవీఎంలు పరిశీలించిన కలెక్టర్, సీపీ

(మొదటి పేజీ తరువాయి..)

ఏర్పాటు, భోజన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్ల ఏర్పాటుపై కళాశాలలను చుట్టూ తిరిగి పరిశీలించారు. బ్యారికేడ్ల ఏర్పాటు విషయమై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు డిసిపి ప్రసాద్ రావు, మునిసిపల్ డిప్యూటీ కమీషనర్ మల్లేశ్వరి, ఏసీపీ లు గణేష్, బస్వారెడ్డి, ఎలక్షన్ డిటీ రవీందర్ ఉన్నారు.



# విద్యుత్ షాక్‌తో కార్మికుడి మృతి

- మరమ్మతులు చేస్తుండగా ప్రమాదం..
- మూర్ఛ రావడంతో మరణించాడని చెబుతున్న విద్యుత్ శాఖ అధికారులు
- రహదారిపై ఆందోళనకు దిగిన మృతుని కుటుంబ సభ్యులు
- సీపీఎం ఆందోళనతో మృతుని కుటుంబానికి రూ.7లక్షలు పరిహారం

కెరటం న్యూస్ అక్టోబర్ 9 దుమ్ముగూడెం :

అధికారం నిర్లక్ష్యానికి ఓ నిండు ప్రయాణం బలయింది దుమ్ముగూడెం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద కాంటిజెన్సీ వర్కర్ గా పనిచేస్తున్న తాటి కోటేశ్వరరావు 28 సోమవారం విద్యుత్ షాక్ తో మరణించాడు ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే దుమ్ముగూడెం విద్యుత్ సబ్స్టేషన్ వద్ద చర్ల మండలం రాళ్ల గూడెం గ్రామానికి చెందిన తాటి కోటేశ్వరరావు గత కొంతకాలంగా నైట్ వాచ్మెన్ గా పనిచేస్తున్నాడు ఈ క్రమంలో ఆదివారం రాత్రి విధులు నిర్వహించి ఉదయాన్నే డ్యూటీ ముగించుకుని ఇంటికి వెళ్ళవలసి ఉండగా విద్యుత్ శాఖ అధికారులు స్పెషల్ వర్క్ కింద సబ్ స్టేషన్ సిబ్బందిని రెండు టీమ్స్ గా చేసి మరమ్మత్తు పనులు సోమవారం చేపట్టారు ఈ క్రమంలో ఇంటికి వెలసిన కోటేశ్వరరావు కూడా అధికారం ఆదేశాలతో సోమవారం కూడా విద్యుత్ అధికారులు పురమాయించిన పనికి వెళ్లవలసి వచ్చింది ఈ క్రమంలో గంగోలు గ్రామంలో రైతు వేదిక భవనం డబల్ బెడ్ రూమ్ ఇల్లు సముదాయం సమీపంలో విద్యుత్ తీగలు లూజుగా ఉండి గాలికి ఒక తీగ కి ఒక తీగ తగలకుండా మూడు వైరాన్ని ప్లాస్టిక్ వైరుతో చుట్టేందుకు పని అప్పగించారు సంబంధిత అధికారులు ఆ ప్రాంత విద్యుత్తులైన కలిసి తీసుకున్నారు ఈ క్రమంలో ముగ్గురు కార్మికులు నిచ్చనని పట్టుకుని ఉండగా తాటి వెంక్ష వెంకటేశ్వర్లు నిచ్చిన ఎక్కి లూజుగా ఉన్న వైర్లను ఒకదానికొకటి కలవకుండా ప్లాస్టిక్ వేరు చుట్టేందుకు తీగల పట్టుకున్నాడు ఆ ఆ విద్యుత్ తీగలలో విద్యుత్ సరఫరా జరుగుతూ ఉండడంతో షాక్కు గురై నిచ్చినప్పటి నుంచి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు పనులు నిర్వహిస్తున్న విద్యుత్తు లైనుకు కాకుండా వేరే లైన్ కి ఎల్సీ తీసుకోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిసింది కాగా ఈ ప్రమాదాన్ని కప్పిపుచ్చేందుకు మొదటగా అధికారులు వెంకటేసులకి మూర్చ రోగం ఉందని మూర్చ వచ్చినందునే వెంకటేశ్వర్లు మరణించాడని అధికారులు బుకాయంచే ప్రయత్నం వెంకటేశ్వర్లు విద్యుత్ షాకుతో మరణించిన వార్త కుటుంబీకులు బంధువులకు తెలియడంతో సిపిఎం పార్టీ నాయకులు మృతదేహంతో భద్రాచలం జిల్లా ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద ఆందోళన చేశారు దీంతో దిగివచ్చిన అధికారులు మృతుని కుటుంబానికి 7 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇచ్చేందుకు అంగీకరించి తక్షణం లక్ష రూపాయలు ఇచ్చే విధంగా కర్మలకు మరో లక్ష రూపాయలు ఇచ్చే విధంగా మిగిలిన ఐదు లక్షలు మరికొద్ది రోజుల్లో కుటుంబానికి అందించే విధంగా అధికారులు అంగీకరించడంతో ఆందోళన నిర్మించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించేందుకు హాస్పిటల్ కి తరలించారు ఈ ఆందోళనలో సిపిఎం జిల్లా నాయకులు బ్రహ్మచారి ఎలమంచి శ్రీను బాబు రేపాకుల శ్రీను నరేష్ కొమరం కాంతారావు చర్ల మండలం కేశవాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ నాగేందర్ పాల్గొనగా ఈ చర్చలలో అధికారులు 7 మోహన్ రెడ్డి లు పాల్గొన్నారు.





## గ్రీవెన్స్ దరఖాస్తులు

# త్వరగా పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి..)

పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటీవ్ డ్కెరెక్టర్‌కు సూచించారు. కూసుమంచి మండలం నేలపట్ల గ్రామంకు చెందిన గ్రామ పెద్దలు గ్రామంలో గ్రామ కంఠం బావిని ఆక్రమించుకోవడం జరిగినదని, గ్రామంలో ఉన్న ఉప్పు నీళ్ళ బావిని గ్రామ ప్రజలకు ఇప్పించగలరని, గ్రామంలో సైడ్ డ్కెన్ అసంపూర్తిగా నిర్మించడం వల్ల నీరు నిలిచి వ్యాధుల బారీనపడడం జరగుచున్నదని సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్య నిమిత్తం జిల్లా పంచాయితీ అధికారికి సూచించారు. తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంకు చెందిన షేక్ జాన్‌బీ బిల్లుపాడు రెవెన్యూ గ్రామం సర్వేనెం.141ఆలో విస్తీర్ణం 3 ఎకరాలు భూమి 2001,2002లో ప్రభుత్వ వారు సేక్సింద్ ఇనాం భూమిఇవ్వడం జరిగినదని దరణిలో అసైన్‌మెంట్ భూమి అని చూపించడం జరుగుచున్నదని ఆట్టి ఆప్షన్ మార్పు చేసి ఇనాం భూమిగా మార్పించగలరని సమర్పించిన దరకాస్తును తగు చర్య నిమిత్తం కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారికి సూచించారు. 'గ్రీవెన్స్ డే'లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, ఉద్యానవన శాఖ అధికారి అనసూయ, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కందాలకు ఓటు అడిగే హక్కులేదు

**కూసుమంచి, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మెల్యే కందాలకు ఈసారి జరిగే ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గడప గడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమాన్ని కూసుమంచి మండలంలోని నర్సింహులగూడెం, చౌట్ పల్లి గ్రామాల్లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన గడప గడపకూ తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీల గురించి వివరించారు. కాంగ్రెస్ తోనే సంక్షేమం సాధ్యమని వివరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచాక సొంత పనులు చక్కబెట్టుకోవడం కోసం పార్టీ మారిన ఘనుడు కందాల అని విమర్శించారు. పైసా అభివృద్ధి కూడా ఆయన హాయంలో పాలేరు నియోజకవర్గంలో జరగలేదని ఆరోపించారు. అలాంటి వ్యక్తి ఏ ముఖం పెట్టుకుని ఈసారి ఓటు అడుగుతాడని ప్రశ్నించారు. రాష్ట్రంలో కేసీఆర్ ను, పాలేరులో కందాలను ఇంటికి పరిమితం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మట్టె గురవయ్య, పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, సూర్యనారాయణ రెడ్డి, బజ్జూరి వెంకట్ రెడ్డి, బాబు నాయక్ తదితరులు పాల్గొన్నారు.









## రాష్ట్రస్థాయి చెస్ పోటీలకి ఎంపికైన శ్రీకళ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మంలోని స్థానిక త్రివేణి స్కూల్ నందు ఖమ్మం జిల్లా చెస్ అసోసియేషన్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయికి సెలక్షన్స్ నేడు ముగిసాయి ఈ పోటీల్లో అండర్ 15 విభాగంలో నేలకొండపల్లికి చెందిన జంగం శ్రీకళ మొదటి స్థానాన్ని కైవసం చేసుకో గా పి సుధాశ్రీ రెండవ స్థానాన్ని పొందింది 3,4, స్థానంలో పల్లవి , వర్షిత ఎంపికయ్యారు బాలికల విభాగంలో ఖమ్మం జిల్లాకి ఎంపికయ్యారు. అండర్ 15 బాలుర విభాగంలో త్రివేణి స్కూల్ కు చెందిన శరత్, రెండో స్థానంలో లోకేష్ త్రివేణి స్కూల్ 3,విగ్నేష్ 4 గౌతమ్ కృష్ణ ఎంపికయ్యారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖమ్మం జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి %+%. జ్యోత్స్న తెలిపారు ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలలో డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ప్రిన్సిపాల్ పాల రాజేంద్ర ప్రసాద్, ఇంటర్నేషనల్ రైటింగ్ ప్లేయర్ సిహెచ్ గోపికృష్ణ,మరియు ఖమ్మం జిల్లా కార్యదర్శి జి జోత్స్న , పాఠశాల సిబ్బంది చార్లెస్ ముస్తఫా సార్ సందీప్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు అక్టోబర్ నెలలో జరిగే రాష్ట్ర పోటీల్లో ఖమ్మం జిల్లా తరఫున పాల్గొంటారు ఆర్బిటర్ గోపికృష్ణ తెలియజేశారు.



## ఆత్కూర్ చెక్ పోస్ట్ వద్ద ముమ్మరంగా పోలీసులు తనిఖీలు

### పోలీస్ తనిఖీల్లో పట్టుబడిన 17,20,000 రూపాయలు

**మధిర, కెరటం న్యూస్**

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన మొదటి రోజు ఆత్కూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద రూరల్ ఎస్సై రఫీ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. ఇప్పటివరకు మొదటి రోజు ఒక కారులో 12 లక్షల 65 వేల రూపాయలు పట్టుకోవడం జరిగిందని అదేవిధంగా మరో కార్లో 460000 పట్టుకోవడం జరిగిందని రూరల్ ఎస్సై రఫీ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వచ్చినందువలన వ్యాపారస్తులు, ప్రజలు మీరు తీసుకువచ్చే డబ్బులకి తప్పనిసరిగా పత్రాలు ఉండాలని లేని పక్షంలో సీజ్ చేయటం జరుగుతుందని తెలిపారు.

## విద్యారంగా సమస్యలు పరిష్కారం చేయమంటే అక్రమంగా అరెస్టు చేస్తారా?

**హైద్రాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యే కార్యాలయాల ముందు ఆందోళనలకు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పోలీసులు సిద్దిపేట, మెదక్ ,హైదరాబాద్, నాగర్ కర్నూలు, భూపాలపల్లి,సూర్యాపేట, భువనగిరి, మంచిర్యాల, హన్మకొండ, మహబూబ్ నగర్, జనగామ, వికారాబాద్, కుమురం భీం,ఖమ్మం, వరంగల్ జిల్లాలలో విద్యార్థులపై దాడిని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. రాష్ట్రంలో గత సంవత్సరం నుండి సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు మెస్ చార్జీలు పెండింగ్లో ఉన్న విడుదల చేయకుండా అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ కాస్మొటిక్ చార్జీలు పెంచతాము అని గొప్పలు చెప్పి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు పెంచకుండా కేవలం 33 రూపాయిల తో మూడు పూటల భోజనం చెయ్యాలి. ఎట్లా సాధ్యపడుతుందనీ sfi రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు ఆర్.ఎల్. మూర్తి , టి. నాగరాజు గారు ఒక్క ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిదంగా గత నాలుగు సంవత్సరాలుగా నుండి పెండింగ్ లో ఉన్న 5,177 కోట్ల స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయకుండా ,ఎన్నికలలో మాది సంక్షేమ ప్రభుత్వం అని గొప్పలు చెపుతున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పటించుకోవటం లేదు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ లో ఉన్న మేస్ కాస్మొటిక్ ఛార్జీలు , స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రియబర్స్ మెంట్ విడుదల చేయాలి అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కారం చెయ్యలేని ప్రభుత్వాన్ని విద్యార్థుల పై దాడి చేస్తూ అరెస్టు చేయటం దుర్మార్గపు చర్యగా sfi భావిస్తుంది. దీన్ని ప్రజాస్వామ్య వాదులకు ఖండించాలని పిలుపునిస్తుంది. సమస్యలు పరిష్కారం చేయకుంటే వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

## ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలను కలిసిన డా మద్ది శ్రీనివాస్‌రెడ్డి

**న్యూ ఢిల్లీ, కెరటం న్యూస్ ప్రతినిధి**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ చైర్మన్, ఎంపీ మురళీధరన్ ను ఆయన నివాసంలో కలిసి బయోడేటా అందజేసి, తను పార్టీకి చేసిన కార్యక్రమాలను వివరించారు, అదేవిధంగా పార్టీ కోసం మొదటి నుంచి పనిచేసిన వారికి టికెట్ ఇవ్వాలని ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర చార్జ్ షీట్ కమిటీ సభ్యులు డా// మద్ది శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అబ్జర్వర్, సిడబ్ల్యుసి సభ్యురాలు దీప్ దాస్ మున్సీ గారిని కలిసి తన బయోడేటా అందజేశారు. పాలేరు నుంచి స్క్రీనింగ్ కమిటీలో తన పేరు ఉన్నదని , తనకు అవకాశం ఇవ్వాలని, ఈ సందర్భంగా మద్ది తెలియజేశారు. అనంతరం మద్ది బయోడేటాను చదివి దీప్ దాస్ మున్షి గారు అభినందించారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు , కేంద్ర మాజీ మంత్రివర్యులు శ్రీమతి రేణుకా చౌదరి గారిని మద్ది కలిశారు. పాలేరు నుంచి తనకు అవకాశం ఇప్పించాలని, ఈ సందర్భంగా మద్ది, రేణుక చౌదరి గారికి విజ్ఞప్తి చేశారు.







## దుర్గయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### - జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి

**తిరుమలాయపాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి**

మండలంలోని జూపెడ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుర్గయ్య సోమవారం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. దుర్గయ్య మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ని ప్రార్థించారు. నివాళులు అర్పించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, సీనియర్ నాయకులు పైనంపల్లి గోపాలరావు, అరవింద్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వంటి గుడిసె తండాలో గడప గడపకు

# కాంగ్రెస్ ఆరు హామీలు

పాలేరు,కెరటం న్యూస్

ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మరియు కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుకా చౌదరి ఆదేశాలతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గం వ్యాపితం గా గడప గడప కు కాంగ్రెస్ గారెంటీ కార్డుల కార్యక్రమం ఉద్యమ రూపం కొనసాగుతుందు, ఇందులో భాగం గా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం వంటి గుడిసె తండా లో గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడప గడప కు కాంగ్రెస్ ఆరు హామీల కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకుడు ములుకూరి మధుసూదన్ రెడ్డి గ్రామ నాయకులతో కలిసి గడప గడప కు వెళ్లి కాంగ్రెస్ ఆరు హామీలను వివరించి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చే లా ఆశీర్వాదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు, ఈ కార్యాక్రమం లో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కిషన్, మాజీ సర్పంచ్ గుగులోత్ సక్కు, సీనియర్ కాంగ్రెస్





నాయకుడు గుగులోత్ బాబు నాయక్,ఉపసర్పంచ్ తేజవత్ బాబు, తేజవత్ ఇమ్రాన్, శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తేజవత్ లోకా, దారావత్ దేవోజీ, దారావత్ రవి, దారావత్ గంగమ్మ, దారావత్ కమల దారావత్ హనుమంత రావు,బత్తుల అంజయ్య, దండుగుల నర్సయ్య, కూసుమంచి మండల %ంఱ% సెల్ నాయకుడు ఊళ్ళోజు తిరుమలేష్,యువజన కాంగ్రెస్ నాయకుడు ఎల్లావుల రవి,మరియు అనేక మంది గ్రామ ప్రజలు నాయకులు మహిళలు పాల్గొన్నారు.



## కేటీఆర్ ని కలిసిన బిఆర్ఎస్ నేత

# కాసుల వెంకట్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కొత్తగూడెం నియోజకవర్గ సీనియర్ బిఆర్ఎస్ నేత కాసుల వెంకట్ మర్యాదపూర్వకంగా కలిశారు మహబూబాబాద్ జిల్లా తొర్రురు బిఆర్ఎస్ సభకు వచ్చిన కేటీఆర్ ని రాజ్య సభ సభ్యులు కొత్తగూడెం నియోజకవర్గ ఇన్ ఛార్జ్ వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో కలిసిన వెంకట్ ను బిఆర్ ఎస్ అభ్యర్థి వనమా విజయానికి కృషి చేయాలని ఈ సదర్భంగా కేటీఆర్ కోరారు ఎంపీ రవిచంద్ర దిశా నిర్దేశనంలో కొత్తగూడెంలో పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీ తో గెలిపించుకుని పార్టీ అధినేత కేసీఆర్ కి బహుమతిగా ఇస్తామని కాసుల వెంకట్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎంపీ కవిత ఎమ్మెల్యే శంకర్ నాయక్ కొత్తగూడెం బిఆర్ఎస్ యువజన నేత కాసుల సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలు

# తక్షణమే పరిష్కరించాలి

### ఎంపీడీవోకు వినతి పత్రం

చింతకాని, కెరటం న్యూస్

మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని సిపిఐ ఎం చింతకాని మండల కమిటీ సభ్యులు వత్సవాయి జానకిరాములు పేర్కొన్నారు సోమవారం మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవో శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వత్సవాయి జానకి రాములు మాట్లాడుతూ వేతనాల చెల్లింపుకు బడ్జెట్టు వెంటనే విడుదల చేయాలని కొత్త మెనూ కు బడ్జెట్ కేటాయించాలని ఇతర సమస్యలను తక్షణమే



పరిష్కరించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి గడ్డం రమణ నాయకులు గడ్డం కోటేశ్వరరావు కార్మికులు తలారి రాణి ప్రమీల పద్మ లక్ష్మి ఉపేంద్ర రాధా తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ చెయ్యండి రైతు బీమాల పంటల బీమా ఏర్పాటు చెయ్యాలి

### దొండపాటి

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



లక్ష రూపాయల రుణమాఫీ వేగవంతం చేయాలి రైతు బీమాల పంటల బీమా ని ఏర్పాటు చేసి రైతుల ఆదుకోవాలి అని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు ఖమ్మం కలెక్టర్ ఆందోళన నిర్వహించి జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి అధికారులు రాగానే వాగ్దానాలను విస్మరించటం బిజెపి టిఆర్ఎస్ పార్టీలకు అలవాటైపోయిందని వారు ఆరోపించారు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే జరగబోయే అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలకు గుణపాఠం తప్పదని వారి హెచ్చరించారు అకాల వర్షాలు చీడ పీడ వైరస్ లాంటి వచ్చి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన పంటలను నష్టం జరిగి రైతుల అప్పుల పాలు అవుతుంటే కనీసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పంటల బీమా పథకాన్ని ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని ఆలోచన కూడా చేయకపోవడం విచారకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు అన్నం పెట్టే రైతుల ను బొంద పెట్టాలనుకోవడం వారి పతనానికేనని వారు ఆరోపించారు 50 సంవత్సరాలు నిండిన రైతులకు 5000 రూపాయలు పెన్షన్ సౌకర్యం ఇవ్వాలి సాగర్ జలాల ద్వారా ఆరుదల పంటకు సాగు నీరు ఇవ్వాలి రైతులకు హెల్త్ కార్డు ఇవ్వాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి ప్రజల మోసం చేసిన పార్టీలకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు కూచిపూడి రవి బాణావత్ రామకోటి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగర్లమూడి రంజిత్ కుమార్ పుచ్చకాయల సుధాకర్ రైతు సంఘం జిల్లా నాయకులు స్వర్ణ రమేష్ దొబ్బల కృష్ణ పాప కంటి సుదర్శన్ పివి రావు శంకరయ్య కొమ్మినేని వెంకయ్య కట్ల సత్యం కొల్లి నాగభూషణం గోపయ్య యాస వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఖమ్మంలో తమిళనాడు ఎక్స్ ప్రెస్‌కు హాల్ట్

## - ఎంపీ వద్దిరాజు వినతికి స్పందన

ఖమ్మం, అక్టోబర్, 10, కెరటం న్యూస్

ఖమ్మం నుంచి తమిళనాడు వెళ్లే ప్రయాణికుల చిరకాల కోరిక నెరవేరింది. న్యూఢిల్లీ నుంచి మద్రాస్ వరకు నడిచే తమిళనాడు ఎక్స్ ప్రెస్ కు ఖమ్మం రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ సౌకర్యం కల్పించారు. ఈ మేరకు రైల్వే ఉన్నతాధికారుల నుంచి సంబంధిత స్టేషన్ల కు ఉత్తర్వులు అందాయి. ఇప్పటి వరకు ఈ ట్రైన్ కు కేవలం విజయవాడ, వరంగల్ లో మాత్రమే హాల్టింగ్ ఉండేది. తాజాగా ఖమ్మం స్టేషన్ లో కూడా హాల్టింగ్ సౌకర్యం కల్పించారు. సోమవారం నుంచే ఈ సదుపాయం అమల్లోకి వచ్చింది. ఇటీవల పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల సందర్భంగా రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఖమ్మంలో పలు రైళ్లు ఆపాలని కోరుతూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు వినతిపత్రం అందజేశారు. ఖమ్మం పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రానైట్, ఇతర పరిశ్రమల్లో తమిళనాడు కు చెందిన కార్మికులు అధిక సంఖ్యలో పని చేస్తుంటారని, వీరు తమ గమ్యస్థానాలకు వెళ్లే క్రమంలో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎంపీ రవిచంద్ర కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ సందర్భంలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు తమిళనాడు ఎక్స్ ప్రెస్ ట్రైన్ ఇకపై ఖమ్మం లో ఆగనుంది.

### ఖమ్మం స్టేషన్ లో రైలు ఆగే సమయాలు

మద్రాసు నుంచి న్యూఢిల్లీ వెళ్లే ట్రైన్ (12621) ప్రతి రోజు తెల్లవారుజామున గం. 5.24 ని. లకు చేరుకుని నిమిషం పాటు వేచి ఉండి 5.25 ని. లకు బయలుదేరుతుంది. ఢిల్లీ నుంచి మద్రాసు వెళ్లే ట్రైన్ (12622) ప్రతి రోజు రాత్రి గం. 8.54 ని. లకు చేరుకుని నిమిషం పాటు వేచి ఉండి 8.55 ని. లకు బయలుదేరుతుంది.

# ఎన్నికల కోడ్‌ను.. పటిష్టంగా అమలు చెయ్యాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్

భారత ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, అదనపు కలెక్టర్ లు సత్యప్రసాద్, మధుసూదన్ నాయక్, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2023 కు షెడ్యూల్ విడుదల చేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు , వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాలో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్, జిల్లా వెబ్ సైట్ లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటో లను తొలగించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు



ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు. నవంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, అప్పటి వరకు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, మీడియా సెంటర్ ఏర్పాటు, ఎన్నికల విధుల నిర్వహణకు సిబ్బంది శిక్షణ, తదితర కార్యక్రమాలు పూర్తి చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలు సమర్పించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలకు అనుమతి అదే రోజు అందించే విధంగా ఎంసిఎంసి పని చేయాలని అన్నారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో దివ్యాంగుల ఓటర్లను పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ చేసుకోవాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు , ఇతర ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఫిర్యాదులు సేకరించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, లైటింగ్ ,ర్యాంపు, నీటి సరఫరాతో కూడిన టాయిలెట్లు మొదలగు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో రిటర్నింగ్ అధికారులకు భద్రత ఏర్పాటు చేయాలని, అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించే సమయంలో నిబంధనలు పాటిస్తూ నామినేషన్ లో అన్ని అంశాలు నింపారో లేదో చెక్ చేసుకోవాలని, నింపని పక్షంలో సదరు అభ్యర్థులకు రాత పూర్వకంగా సమాచారం అందించాలని అన్నారు ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీకి చెందిన ప్రతినిధులు ప్రభుత్వ మిషనరీ ఎన్నికల కోసం వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని, ఓటింగ్ స్లిప్పుల పంపిణీ నామినేషన్ల ముగింపు తేది అనంతరం నుంచి చేపట్టాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో అదనపు డి.సి.పి. ప్రసాద్ రావు, ఏ.సి.పి. గణేష్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాంబాబు పాల్గొన్నారు.



ఎన్నికల కోడ్ సాకుతో ..

# రైతు రుణమాఫీ ఆపవద్దు

## అఖిల భారత కిసాన్ సభ జిల్లా నాయకులు మందా సైదులు

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని రైతులకు రుణమాఫీ ఆపవద్దని వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని రైతు సంఘం జిల్లా నాయకులు మందా సైదులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల కంటే ముందు రైతులకి ఇచ్చిన హామీని నేటికీ పూర్తి చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. అయినప్పటికీ రైతాంగం తమ రుణాలు లక్ష రూపాయలు రద్దు అవుతాయని ఆశగా ఎదురుచూస్తున్నారని వారి ఆశలను అడియాసలు చేయవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం అఖిల భారత స్థాయిలో రైతు కమిటీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని అన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.



# ఏజెన్సీ ప్రాంతంలో గృహలక్ష్మి లబ్ధిదారులను అధికారుల సమక్షంగా చట్టపరం ప్రకారం ఎంపిక చేయాలి

## బీ ఏ ఎస్ పి, ఎవి స్పి డిమాండ్

కెరటం న్యూస్ అక్టోబర్ 9 దుమ్ముగూడెం :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి పథకంకి అర్హులైన లబ్ధిదారులను ఏజెన్సీ ప్రాంతంలో అధికారు ల సమక్షంలో చట్టబద్ధంగా ఎంపిక చేయాలని ఏవి ఎస్ పి , ఏ ఎస్ పి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు సోమవారం భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణం కొమరం భీం సాక్షిగా ఆదివాసి సంక్షేమ పరిషత్ అత్యవసర ముఖ్య కార్యకర్తల సమావేశంలో భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు సొందె మల్లుదొర అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో ఏవీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూప నాగేశ్వరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంత వాసులు గూడుకు నోచుకోలేనదని వారిని గుర్తించి వారికి పూర్తిస్థాయిలో గృహ లక్ష్మి ఇంటి పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా ఈ పథకం లబ్ధిదారుల ఎంపికలు అవకతవకలు జరిగే పరిస్థితి కనపడుతుందని అనుమానాన్ని వ్యక్తం చేశారు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు గృహ లక్ష్మీ పథకాన్ని వారి చేతిలో తీసుకొని ఓట్ల కోసం వారికి అనుకూలం ఉన్న వారిని ఎంపిక చేస్తూ లబ్ధిదారుల నుండి గృహలక్ష్మి పత్రాలను తీసుకునే పరిస్థితి కనపడుతుందని ఆయన అన్నారు ఏజెన్సీ బాసు ఐటీడీఏ పిఓ చొరవ చూపించి ఈ పథకాన్ని పేదలకి అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వాజేడు మండల అధ్యక్షులు లొడిగ నరసింహారావు మండల ఉపాధ్యక్షుడు హరినాథ్ వెంకటాపురం మండల అధ్యక్షుడు త్రినాధ్ ఎటునాగారం డివిజన్ అధ్యక్షుడు టింగ బుచ్చయ్య ఉపాధ్యక్షుడు తురస చంటిదొర చర్ల మండల నాయకులు సోయం శ్రీను మ్డెడం విజయరామ్ దుమ్మగూడెం మండల నాయకులు కోరం మురళి కొమరం నరేష్ భద్రాచలం ఆదివాసి సంక్షేమ పరిషత్ కమిటీ నాయకులు పాల్గొన్నారు

# జీవో నంబర్ 3 పునరుద్ధరణ కై కేంద్రం ఆర్డినేన్స్ చేయాలి

## నూతన అటవీ చట్టాన్ని రద్దు చేయాలి

## టి ఏ జి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్

కెరటం న్యూస్ అక్టోబర్ 9 దుమ్ముగూడెం :

ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలు విద్యా ఉద్యోగాలలో కొండంత అండగా వుండే జి వో నంబర్ 3 పునరుద్ధరణ కై కేంద్రప్రభుత్వం ఆర్డినెన్స్ చేయాలని టి ఏ జి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్ సేసారు అమిత్ షా ఆదిలాబాద్ పర్యటన సందర్భంగా మారాయిగూడెం గ్రామపంచా యతీ పరిధిలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్లే కార్డులతో నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కారం పుల్లయ్య మాట్లాడుతూ నూతన అటవీ చట్టాన్ని రద్దుచేయాలని అమిత్ షా కి ఆదివాసీల మీద నిజంగా ప్రేమే ఉంటే ఆయన ఆదిలాబాద్ పర్యటనలోనే 3 జి వో ఆర్డినెన్స్



పై ప్రకటన చేయాలని డిమాండ్ చేసారు కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ వ్యతిరేక నూతన పర్యావరణ అటవీ చట్టాన్ని తీసుకొచ్చి అడవుల ప్రయివేటికరణ చేస్తుందని విమర్శించారు, ఏజెన్సీ లో వందశాతం ఉద్యోగాలు కల్పించే జి ఓ నంబర్ 3 పునరుద్ధరణ కై కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి ద్వారా ఆర్డినేన్స్ జారీ చేసి అమలుకై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు, కేంద్రం అడవుల ప్రవేటికరణ చేస్తూ ఆదివాసీల పై ప్రేమ ఉన్నట్టు మొసలి కన్నీరు కారుస్తుందని విమర్శించారు, బీజేపీ అధికారం లో ఉన్న రాష్ట్రాల్లో ఆదివాసీలపై దాడులు పెరిగాయాని తెలిపారు , ఈ కార్యక్రమం లో ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి స్థానిక సర్పంచ్ తోడం తిరుపతిరావు, పెసా కమిటీ చైర్మన్ సున్నం వెంకటేశ్వర్లు, సోంది చిన్నమ్మి,రవి, సందీప్, నాగరత్నం, గణేష్, సావిత్రి,తదితరులు పాల్గొన్నారు